జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | బుధవారం 22 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 164 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: నమి సూర్యోదయం: 5:36 । సూర్యాస్తమయం: 6:31 చంద్రోదయం: 12:42 । చంద్రాస్తమయం: 12:23 తిథి: శుద్ధ అష్టమి ఉ. 7:33 వరకు, తదుపరి నవమి నక్షత్రం: స్వాతి రా. 1:38 వరకు, తదుపరి విశాఖ యోగం: సాధ్యం రా. 10:08 వరకు, తదుపరి శుభం కరణం: బవ ఉ. 7:33 వరకు, తదుపరి బాలువ రా. 8:02 వరకు, తదుపరి కౌలవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# అంతరపంట వేస్తే లాభం





నిజామాబాద్

జులై నెలాఖరుకు చేరుకున్నా వరుణుడు కరుణించడం లేదు. ఉమ్మడి జిల్లా అన్నదాతలు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే వేసిన నాట్లు ఎండిపోతుండగా, బోర్లలోని నీళ్లు అడుగంటుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మరో పక్షం రోజుల వరకు మొక్కజొన్న, కంది సాగు అనుకూలం అని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. జులై 15 నాటికి నిజామాబాద్ జిల్లాలో 1,87,957 ఎకరాల్లో, కామారెడ్డి జిల్లాలో 2,03,534 ఎకరాల్లో రైతులు ఏ పంటలు సాగు చేయలేదు. పెసర, మినుము, కూరగాయల పంటలు వందల ఎకరాల్లో మాత్రమే పండిస్తున్నారు. కంది, మొక్కజొన్న రెండు జిల్లాల్లో కలిపి 81 వేల ఎకరాల్లో సాగవుతున్నాయి. 1.88 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేశారు. కొన్నిచోట్ల ఇంకా నారు పోస్తున్నారు. మరికొన్ని చోట్ల మొక్కజొన్న, కంది వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు.

**అంతరపంట వేస్తే రెండు విధాలా లాభం**

నాలుగు వరుసల్లో మొక్కజొన్న విత్తనాలు వేస్తే.. ఒక వరుసలో కంది అంతరపంటగా వేయాలి. ఇలా వేస్తే ఎకరానికి మొక్కజొన్న 25-30 క్వింటాళ్లు, కంది 6-8 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ కంది సాగు చేయాలంటే వరుసల మధ్య 3 అడుగులు, మొక్క మొక్కకు మధ్య 20 సెంటీమీటర్ల ఖాళీ ఉండేలా చూసుకోవాలి. కంది విత్తనాలైతే కేవీకే పాలెంలో టీవీఆర్‌జే 59, డబ్ల్యూఆర్‌జీ 97 రకాలు, తెలంగాణ మక్కలైతే కరీంనగర్‌లో లభ్యమవుతాయి. స్థానికంగా ప్రైవేటు హైబ్రిడ్ రకాలు దొరుకుతాయి. ఉమ్మడి జిల్లాలో 8.5 లక్షల ఎకరాల్లో వరిని పండిస్తుండగా, ఎల్‌నినో నేపథ్యంలో 1.50 లక్షల ఎకరాల్లో ప్రత్నామ్నాయ పంటలు సాగు చేయించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

**ఏడబ్ల్యూడీ పద్ధతి..**

ఇప్పటికే వరి నాట్లు వేసిన రైతులకు అధికారులు పలు సూచనలు చేస్తున్నారు. మడిలో సాధారణంగా 5 నుంచి 10 సెంటీమీటర్ల వరకు నీరు నిల్వ ఉంచుతారు. దీనికి బదులు ఏడబ్ల్యూడీ (ఆల్టర్‌నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్) పద్ధతిలో సాగునీరు అందించడం మేలు. రెండు సెం.మీ. కంటే ఎక్కువ నీటిని ఉంచొద్దు. ఆరుతడి తరహా పొదుపుగా వాడుకోవాలి. పొలం ఎండిన చోట కొందరు 30-40 రోజుల ముదురు నారు నాటిస్తున్నారు. ఇలాంటప్పుడు కుదురుకు నాలుగైదు పిలకలు నాటించాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

# 40 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమిని కబ్జా చేసేందుకు యత్నం..



గత 40 సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యవసాయ భూమిపై కొందరు వ్యక్తులు అక్రమంగా హక్కు చేస్తూ, తమను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని కామా రెడ్డి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ఇల్చిపూర్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు ప్యాట్ల రమేష్, ప్యాట్ల సాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. తమను భూమిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకోవ డమే కాకుండా, ప్రాణహాని కలిగేలా చంపేస్తామని బెదిరిం పులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.

# హాస్టళ్లలో నీటి సమస్యపై మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ



జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ బాలికల హాస్టళ్లలో నెలకొన్న తాగునీటి సమస్యపై సమాచారం అందుకున్న కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మంగళవారం స్వయంగా హాస్టళ్లను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హాస్టల్‌లోని తాగునీటి పరిస్థితిని పరిశీలించి విద్యార్థినుల నుంచి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నీటి కొరత తీవ్రంగా ఉండడంతో వెంటనే మిషన్ భగీరథ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా హాస్టల్‌కు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను స్పష్టంగా ఆదేశించారు.

# కల్లుగీత వృత్తి రక్షణ కోసం చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి:

కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షుడు సైదగౌని వెంకట్ గౌడ్

కామారెడ్డిలో చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ఆగస్టు 12న జిల్లాలోకి యాత్ర ప్రవేశం



# వనమహోత్సవంలో భాగంగా ఈతమొక్కల నాటకం





**ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చిన్న మల్లారెడ్డిలో కార్యక్రమం**

**ఈత చెట్ల పెంపకం గౌడ కుల వృత్తిదారుల జీవనోపాధికి దోహదం**

**జిల్లా ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి**

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 21 (ప్రజాజ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఈతమొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈతమొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలంతా తమ సొంత కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో ఈత చెట్ల పెంపకం గౌడ కుల వృత్తిదారుల జీవనోపాధికి ఎంతో ఉపయోగకరమని, ఈతమొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా ఒకవైపు పర్యావరణ పరిరక్షణకు, మరోవైపు గ్రామీణ ఉపాధి అవకాశాల పెంపునకు తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించినప్పుడే వనమహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఎస్ అరుణ్ చంద్ర, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్ కుమార్, శ్రీనివాసరావు, ఏ పి ఓ అన్నపూర్ణ, హెడ్ కానిస్టేబుళ్లు జాన్, ఫరీద్, కానిస్టేబుళ్లు ఘోరీ, రాజు, దినేష్, శరత్, పవన్, బాబు పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ లక్ష్మీ నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు ధర్మగోని కిషన్ గౌడ్, ట్రెజరర్ రాజేందర్ గౌడ్, సంఘ సభ్యులు శ్రీకాంత్ గౌడ్, రాజా గౌడ్, అంజా గౌడ్, శ్యామ గౌడ్, ప్రశాంత్ గౌడ్, నర్సా గౌడ్ తదితరులు పాల్గొని ఈతమొక్కలను నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వనమహోత్సవం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఈత చెట్ల పెంపకానికి ప్రాధాన్యం కల్పించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.

# కల్లుగీత వృత్తి రక్షణ కోసం చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి





**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి:**

**కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షుడు సైదగౌని వెంకట్ గౌడ్**

**కామారెడ్డిలో చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ**

**ఆగస్టు 12న జిల్లాలోకి యాత్ర ప్రవేశం**

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 21 (ప్రజాజ్యోతి ):** కల్లుగీత వృత్తి పరిరక్షణ, గీతా కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహించ నున్న రాష్ట్రవ్యాప్త చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షుడు సైదగౌని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం కామారెడ్డిలోని ఆర్ ఽ బి గెస్ట్ హౌస్లో చైతన్య బస్సు యాత్ర పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గీతా కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం ఎన్నో ఏళ్లుగా నిరంతర పోరాటం చేస్తూ అనేక విజయాలు సాధించిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గీతా కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గౌడ కార్మికులకు నెలవారీ పింఛన్లు మంజూరు చేయాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన జయంతిని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. గీతా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుని కల్లుగీత వృత్తిని రక్షించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు తెలియజేయడం, కార్మికులను ఐక్యం చేయడం, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ చైతన్య బస్సు యాత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆగస్టు 2 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగుతుందని, మహబూబాబాద్ జిల్లా నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర ఆగస్టు 12న ఉదయం 10 గంటలకు కామారెడ్డి జిల్లా మాచారెడ్డి చేరుకుంటుందని తెలిపారు. మాచారెడ్డి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కామారెడ్డిలో జరిగే బహిరంగ సభకు చేరుకుంటామని, జిల్లా వ్యాప్తంగా ఉన్న గౌడ సంఘ సభ్యులు, గీతా కార్మికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని సభను, బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షుడు సైదగౌని వెంకట్ గౌడ్తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, నారా గౌడ్, సాయా గౌడ్, రాజా గౌడ్, శంకర్ గౌడ్, సత్య గౌడ్, రామా గౌడ్, రాజేందర్ గౌడ్, జీవన్ గౌడ్, రమేష్ గౌడ్, దేవా గౌడ్, అంజా గౌడ్, భాస్వ గౌడ్, మోహన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమిని కబ్జా చేసేందుకు యత్నం..





**చంపేస్తామని బెదిరింపుల నమాకు న్యాయం చేయండి.**

**జిల్లా కలెక్టర్, ఎస్పీకి బాధితుల వినతి**

**గత నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని ఆవేదన**

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 21 (ప్రజాజ్యోతి** గత 40 సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యవసాయ భూమిపై కొందరు వ్యక్తులు అక్రమంగా హక్కు చేస్తూ, తమను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని కామా రెడ్డి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ఇల్చిపూర్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు ప్యాట్ల రమేష్, ప్యాట్ల సాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. తమను భూమిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకోవ డమే కాకుండా, ప్రాణహాని కలిగేలా చంపేస్తామని బెదిరిం పులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్చిపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 76/1/1లో 23 గుంటల వ్యవసాయ భూమి గత నాలుగు దశాబ్దాలుగా తమ కుటుంబ ఆధీనంలో ఉందన్నారు. తమ తండ్రి ప్యాట్ల లింగంకు 1984 సంవత్సరంలో కామారెడ్డికి చెందిన మోతే సునీల తండ్రి గంగ గౌడ్ పదిమంది పెద్దల సమక్షంలో బాండ్ పేపర్‌పై ఈ భూమిని రాసిచ్చారని తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఆ భూమిలో పంటలు సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు. తమ కుటుంబం భూమిని అభివృద్ధి చేసి సాగుకు అనువుగా మార్చిందని, ఎన్నో సంవత్సరాలుగా నిరంతరంగా పంటలు పండిస్తున్నప్పటికీ ఇప్పుడు అకస్మాత్తుగా కొందరు వ్యక్తులు ఆ భూమిపై హక్కు తమదేనంటూ వివాదం సృష్టిస్తున్నారని వాపోయారు. ఈ క్రమంలో కామారెడ్డికి చెందిన మామిండ్ల లింగం, జొన్నల నర్సింలు, జొన్నల రాజశేఖర్, ప్యాట్ల శంకర్ కలిసి తమను మానసికంగా వేధిస్తూ, భూమిలో పనులు చేయనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే చంపేస్తామని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలుగా ప్రశాంతంగా సాగు చేసుకుంటూ జీవిస్తున్న తమ కుటుంబంపై ఉద్దేశపూర్వకంగా ఒత్తిడి తెచ్చి భూమిని లాక్కోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన బాధితు లు, ఈ విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ మరియు లిజిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ)లిలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ వద్ద ఉన్న బాండ్ పేపర్‌తో పాటు ఇతర ఆధారాలను అధికారులు పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని, తమ ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొంటూ రక్షణ కల్పించాలని కోరారు. గత నాలుగు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూమిపై తమ హక్కును పరిరక్షించి, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని వేడుకున్నారు. ఈ ఘటనపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి, ఇరు పక్షాల వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి చట్టప్రకారం న్యాయం చేయాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

## శబ్దిపూర్ గ్రామంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

**మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:**

**డీఆర్‌డీఓ ఏపీడీ కుటుంబరావు**





**కామారెడ్డి ప్రతినిధి జూలై 21 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ ఏపీడీ కుటుంబరావు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి వన మహోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ఎంతో అవసరమని అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత గ్రామ ప్రజలు తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్రామాలు ఆహ్లాదకర వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడతాయని తెలిపారు. అనంతరం డీఆర్‌డీఓ ఏపీడీ కుటుంబరావు గ్రామంలోని నర్సరీని సందర్శించి అక్కడ పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో మొక్కల పెంపకం, సంరక్షణ, రికార్డుల నిర్వహణ, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులకు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న హరిత కార్యక్రమాలను ఆయన అభినందించారు. వన మహోత్సవంలో భాగంగా గ్రామంలో మరిన్ని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు, ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో త్రివేద్, శబ్దిపూర్ గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగం, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## షబ్దిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తనిఖీ

**ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీఓ త్రివేద్**

**నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచన**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 21 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం షబ్దిపూర్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీఓ త్రివేద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల వద్దకు వెళ్లి పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద, అర్హులైన కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే గొప్ప కార్యక్రమమని ఎంపీఓ త్రివేద్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఎంపీఓ ఆరా తీశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులపై అధికారులతో సమీక్షించారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ లింగం, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు పరిశీలించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యాశాఖ అధికారిపై ఫిర్యాదు..



**బీర్కూర్, ప్రజాజ్యోతి జూలై 21:** బీర్కూర్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)పై బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గైని సంపత్ తీవ్ర ఆరోపణలు చేస్తూ మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ల వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, బీర్కూర్ మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 9వ, 10వ తరగతి విద్యార్థుల నుంచి కామన్ ఎగ్జామినేషన్ బోర్డు పరీక్ష ఫీజుగా రూ.130 మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా, పాఠశాలల్లో రూ.300 నుంచి రూ.400 వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారం మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకే జరుగుతోందని ఆరోపించారు. అలాగే, బీర్కూర్ మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో బీఈడ్, డీఈడ్ అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన వారితోనే బోధన నిర్వహిస్తున్నారని గైని సంపత్ ఆరోపించారు. ఈ అంశాలపై ఉన్నతాధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గైని సంపత్ డిమాండ్ చేశారు.

# ఆసరా పెన్షన్ల పంపిణీపై లబ్ధిదారుల ఆందోళన

"సర్వర్ సమస్యలు, ఆలస్యాలతో ఇబ్బందులు"
-- బ్యాంకు ఖాతాల్లోనే పెన్షన్ జమ చేయాలని విజ్ఞప్తి
"అన్ని అంశాలను పరిశీలిస్తున్నాం
... రెండు నుంచి మూడు నెలల్లో బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానానికి మారే అవకాశం ఉంది"
-- తపాలా శాఖ




**కామారెడ్డి ప్రతినిధి జూలై 21 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అమలు చేస్తున్న ఆసరా పెన్షన్ పథకం వేలాది కుటుంబాలకు జీవనాధారంగా కొనసాగుతోంది. అయితే కామారెడ్డి జిల్లాలో పెన్షన్ పంపిణీ విధానంపై పలువురు లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పంపిణీ సమయంలో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు. లబ్ధిదారుల కథనం ప్రకారం, పెన్షన్ పంపిణీ సమయంలో తరచూ "సర్వర్ పనిచేయడం లేదు", "నగదు ఇంకా రాలేదు", "రేపు రండి" వంటి కారణాలతో పలుమార్లు రావాల్సి వస్తోందని తెలిపారు. వృద్ధాప్యం, అనారోగ్యం, దివ్యాంగత్వం కారణంగా పదేపదే పోస్టాఫీసులు, పంపిణీ కేంద్రాల చుట్టూ తిరగడం తమకు తీవ్ర ఇబ్బందిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి వద్ద పెన్షన్ అందించాల్సిన బెడ్‌పేషెంట్లు, నడవలేని వృద్ధుల నుంచి కొందరు బీపీఎంలు (బ్రాంచ్ పోస్టుమాస్టర్లు) రూ.50 నుంచి రూ.100 వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే ఇంటికి రాకుండా, "రేపు వస్తాం", "తర్వాత ఇస్తాం" అంటూ వాయిదా వేస్తున్నారని, కొన్ని సందర్భాల్లో వచ్చే నెల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని లబ్ధిదారులు వాపోతున్నారు.

గ్రామాల్లో ఒక్కో పోస్టాఫీసు పరిధిలో 300 నుంచి 500 మంది వరకు పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, ఒక్కో లబ్ధిదారుడి వద్ద సగటున రూ.16 చొప్పున వసూలు చేసినా నెలకు సుమారు రూ.6,400, ఏడాదికి రూ.76,800 వరకు అక్రమంగా వసూలయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై తపాలా శాఖతో పాటు జిల్లా వ్యాప్తంగా సంబంధిత గ్రామాల్లో ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

**బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలని డిమాండ్**

ఆసరా పెన్షన్ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తే పారదర్శకత పెరుగుతుందని, మధ్యవర్తుల ప్రమేయం తగ్గుతుందని, ప్రభుత్వం విడుదల చేసే పూర్తి మొత్తం నేరుగా లబ్ధిదారులకే చేరుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. దీంతో సర్వర్ సమస్యలు, నగదు కొరత, ఆలస్యాలు వంటి ఇబ్బందులు కూడా తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

**తపాలా శాఖ స్పందన**

ఈ అంశంపై తపాలా శాఖ సిబ్బందిని వివరణ కోరగా, "పెన్షన్ పంపిణీకి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తున్నాం. ప్రభుత్వం చేపడుతున్న విధాన మార్పుల ప్రకారం రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఆసరా పెన్షన్ మొత్తాలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుతం వినిపిస్తున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఎక్కడైనా నిర్దిష్ట ఫిర్యాదులు అందితే వాటిని విచారించి తగిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

**విచారణ చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి**

జిల్లాలో ఆసరా పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది లబ్ధిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల వారీగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, లబ్ధిదారులు చేస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని, ఎక్కడైనా అక్రమాలు లేదా అవినీతి జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అదే సమయంలో, ఈ కథనంలో పేర్కొన్న అక్రమ వసూళ్ల ఆరోపణలు లబ్ధిదారులు చేసిన ఆరోపణలేనని, వాటిపై సంబంధిత అధికారులు అధికారిక విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉందని పేర్కొనడం సముచితంగా ఉంటుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల విశ్వాసం మరింత బలపడాలంటే ప్రతి అర్హుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, గౌరవప్రదంగా, సమయానికి పూర్తి పెన్షన్ అందేలా పటిష్ఠమైన వ్యవస్థను అమలు చేయాలని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# హాస్టళ్లలో నీటి సమస్యపై మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ





వారం రోజుల్లో సమస్య పరిష్కరించాలని అధికారులకు ఆదేశం
విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచన

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 21 (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ బాలికల హాస్టళ్లలో నెలకొన్న తాగునీటి సమస్యపై సమాచారం అందుకున్న కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మంగళవారం స్వయంగా హాస్టళ్లను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హాస్టల్‌లోని తాగునీటి పరిస్థితిని పరిశీలించి విద్యార్థినుల నుంచి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నీటి కొరత తీవ్రంగా ఉండడంతో వెంటనే మిషన్ భగీరథ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా హాస్టళ్లకు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను స్పష్టంగా ఆదేశించారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం హాస్టల్ వంటశాల, భోజనశాలను పరిశీలించిన చైర్‌పర్సన్ విద్యార్థినులతో కలిసి మాట్లాడి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూ అమలు, పారిశుద్ధ్య పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతతో రాజీ పడొద్దని, పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని హాస్టల్ వార్డెన్, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ వసతులు ప్రతి విద్యార్థినికి సక్రమంగా అందేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని చెప్పారు. హాస్టల్‌లో విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా తెలుసుకొని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, హాస్టళ్లలో విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, తాగునీరు, ఆహార నాణ్యత వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వనిత రామ్మోహన్, డీఈ హన్మంత్ రావు, హాస్టల్ వార్డెన్ స్వప్న, హాస్టల్ సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని చైర్‌పర్సన్ ఆదేశించారు.



## వనమహోత్సవంలో భాగంగా ఈతమొక్కల నాటకం

ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చిన్న మల్లారెడ్డిలో కార్యక్రమం
ఈత చెట్ల పెంపకం గౌడ కుల వృత్తిదారుల జీవనోపాధికి దోహదం: జిల్లా ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి



**కామారెడ్డి (ప్రతినిధి, జూలై 21 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఈతమొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈతమొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవాన్ని ప్రజలు తమ సొంత కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఈత చెట్ల పెంపకం గౌడ కుల వృత్తిదారుల జీవనోపాధికి ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. ఈతమొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా ఒకవైపు పర్యావరణ పరిరక్షణకు, మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల పెంపునకు దోహదపడుతుందని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించినప్పుడే వనమహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ అరుణ్ చంద్ర, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్ కుమార్, శ్రీనివాసరావు, ఏపీఓ అన్నపూర్ణ, హెడ్ కానిస్టేబుళ్లు జాన్, ఫరీద్, కానిస్టేబుళ్లు ఘోరీ, రాజు, దినేష్, శరత్, పవన్, బాబు పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మీ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ రాజా గౌడ్, ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న, వార్డు సభ్యుడు కృష్ణ, ఆశా కార్యకర్త శ్రీను భార్గవి, గ్రామ కార్యదర్శి రాజేందర్, గౌడ సంఘం అధ్యక్షుడు కిషన్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు శ్రీకాంత్ గౌడ్, రాజా గౌడ్, అంజా గౌడ్, శ్యామ గౌడ్, ప్రశాంత్ గౌడ్, సర్వా గౌడ్ తదితరులు పాల్గొని ఈతమొక్కలను నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, వనమహోత్సవం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గౌడ కుల వృత్తిదారుల జీవనోపాధికి ఆధారమైన ఈత చెట్ల పెంపకానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మొక్కలను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సంకల్పించారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు ఘన సన్మానం



**బీర్కూర్, (ప్రజాజ్యోతి)జూలై 21:** బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు ఇటీవల హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్కూర్ మండలంలో గ్రామ సర్పంచ్ ఆరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో నూతనంగా పార్టీలో చేరిన వడ్ల బసవరాజు, కుర్రి కృష్ణ, చామకూర రాజులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ గ్రామ సర్పంచ్ ఆరిగే ధర్మతేజ, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బాలకృష్ణ, దొంతురం విట్టల్, వార్డు సభ్యుడు ఖాజా, మేకల రాములు, కుర్రి కృష్ణ, వడ్ల బసవరాజు, చామకూర రాజు, సాబీర్ బాయ్, ఆరిగే శ్రీకాంత్, కాసినాథ్, మహేష్, సామీర్ బాయ్, శేష్, ఇమ్రాన్, గొల్ల సాయిలు, తరుణ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 33 మందికి కంటి పరీక్షలు.. 8 మందిని శస్త్రచికిత్సకు రిఫర్ చేసిన బీర్కూర్ లయన్స్ క్లబ్



**బీర్కూర్ (ప్రజాజ్యోతి )జూలై 21:** బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 33 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో శస్త్రచికిత్స అవసరమైన 8 మందిని బోధన్ లయన్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సితెల రమేష్, కార్యదర్శి గాండ్ల సాయికృష్ణ, సీనియర్ సభ్యుడు మేకల విఠల్, లయన్స్ సభ్యుడు మేరూ భరత్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తిట్టు తిట్టించు... తెలంగాణలో నయా రాజకీయం



**హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శల స్థానాన్ని ఇప్పుడు పచ్చి బూతులు, తీవ్రమైన వ్యక్తిగత దూషణలు ఆక్రమిస్తున్నాయి. శనివారం ఉదయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన నిరుద్యోగుల సదస్సు ఇందుకు తాజా ఉదాహరణగా నిలి చింది. ఈ సమావేశంలో నిరుద్యోగుల సమస్యలను పక్కనబెట్టి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో తిట్లందుకున్నారు. ఇక దీనికి ప్రతిగా సాయంత్రం వేదికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అదే స్థాయిలో విరుచుకుపడ్డారు. నువ్వెంత.. నీ బిశాదెంత.. నీ జాతెంత. నీ జాతి మా ప్రజా పాలన మీద శాపనార్థాలు పెడ్తదా. అంటూ సీఎం కౌంటర్ ఇచ్చారు. రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు సహజం. కానీ, ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా సాగుతున్న ఈ తిట్ల పురాణం రాను రాను పౌర సమాజానికి, సామాన్య ప్రజలకు సైతం తీవ్ర అసహ్యం కలిగిస్తోంది. నిరుద్యోగ సంగ్రామ సభ పెట్టిన కేటీఆర్ కొంత మందియువతతో మాట్లాడించారు. వారు రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత బూతులు తిట్టడానికే తమ సమయం కేటాయించారు. ఇందులో మహిళలు కూడా ఉన్నారు. ఇలా ఓ ముఖ్యమంత్రిని ఉద్దేశపూర్వకంగా తిట్టించడం.. దాన్ని కేటీఆర్ ఆస్వాదించడం ఏ మాత్రం సమర్థనీయంగా లేదు.అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ తిట్ల పురాణాన్ని ఊరికే వదిలేయడం లేదు. తనపై వస్తున్న విమర్శలను, దూషణలను ఆయన అత్యంత తెలివిగా ఒక పక్కా పొలిటికల్ అస్త్రంగా మలచుకుంటున్నారు. తనను తిడుతున్న ప్రతి సందర్భాన్ని పరోక్షంగా ఒక సామాజిక అంశంగా మారుస్తూ, తెలంగాణ సమాజంలో గత పాలకుల సామాజికవర్గం పై సహజంగా ఉండే కొన్ని వర్గాల వ్యతిరేకతను మరింత పెంచడానికి వాడుకుంటున్నారు. తెలంగాణను పదేళ్లు దోచుకున్న ఒక నిర్దిష్ట జాతి శక్తులు.. ఇప్పుడు పేదల ప్రజా పాలనపై శాపనార్థాలు పెడుతున్నాయి అనే నేరేటివ్‌ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని రేవంత్ అమలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఈ జాతి, జాతెంత అనే వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నమైన చర్చ నడుస్తోంది. రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ కుటుంబ సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతుంటే.. గతంలో కేసీఆర్, కేటీఆర్ ప్రతిపక్ష నేతలను లఫంగి, సన్నాసి అంటూ సంబోధించినప్పుడు లేని సంస్కారం ఇప్పుడెందుకు గుర్తుకొచ్చిందని కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ కౌంటర్లు ఇస్తున్నారు. ఈ సోషల్ మీడియా వార్‌తో రాష్ట్రంలో పొలిటికల్ డిస్కషన్ పూర్తిగా పక్కదారి పట్టి, కేవలం కుల సమీకరణాలు, ఈగో క్లాషెస్ చుట్టూనే తిరుగుతోంది. ఇది ఆ పార్టీలకు ఎలాంటి మేలు చేయదు.

# స్టార్టప్ టూ... స్కై హై...



**హైదరాబాద్ :** శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుండి జులై 18, శనివారం, మధ్యాహ్నం 12:05 ఎూకి విక్రమ్–1 ప్రయోగం ప్రారంభమైంది. 17 నిమిషాల తర్వాత, ఇది తన పేగులకు సంబంధించిన ఉపకరణాలను విజయవంతంగా విడుదల చేసింది. ఈ ఘనతకు 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌లో సంబరాలు గట్టిగా జరిగాయి. ఈ తొలి ప్రయోగం, 'ఆగమన్' అని పిలువబడింది, భారతదేశాన్ని ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగ సామర్థ్యం కలిగిన మూడవ దేశంగా నిలిపింది. అయితే, తెలంగాణకు ఇది ఒక దశాబ్ద కాలం పాటు ఆవిష్కరణ వ్యవస్థను నిర్మించడానికి పెట్టిన పెట్టుబడికి ఫలితం. ఈ ప్రయాణం 2015 నవంబరులో ప్రారంభమైంది, అప్పటి ఐటీ మరియు పరిశ్రమల మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో టీ హబ్ ప్రారంభమైంది, ఇది అప్పటివరకు భారతదేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇన్క్యుబేటర్. ప్రారంభోత్సవంలో, రతన్ టాటా దీనిని 'భారతదేశానికి కొత్త ముఖం' అని పేర్కొన్నారు. ఈ చుట్టూ, రాష్ట్రం విస్తృతమైన నెట్‌వర్క్‌ను నిర్మించింది – ప్రోటోటైపింగ్ కోసం టీ వర్క్స్, మహిళా వ్యాపారులకు, నైపుణ్యాలు, పరిశోధన మరియు అకాడమియా–ఇండస్ట్రీ సంబంధాల కోసం టాస్క్, రిచ్ తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ సెల్. స్కైరూట్ ఎయిరోస్పేస్ ఈ వ్యవస్థలో జన్మించింది. 2018లో, మాజీ ఇస్రో శాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన మరియు నాగ భారత్ డాకా స్థాపించిన ఈ కంపెనీ, ౧–ఊబీఎలో ప్రారంభ సంవత్సరాలలో ఇన్క్యుబేట్ చేయబడింది, మెంటార్షిప్, పెట్టుబడిదారుల ప్రాప్తి మరియు వ్యాపార మద్దతు పొందింది. ఇది డ్రాయింగ్‌ల నుండి హార్డ్‌వేర్‌కు మారుతున్నప్పుడు, తన ఇంజనీర్లకు ప్రోటోటైపింగ్ సౌకర్యాలను అందించింది, దీని ద్వారా భాగాలను డిజైన్ చేయడం, పరీక్షించడం మరియు మెరుగుపరచడం జరిగింది. దీని వల్ల సాధించిన ఫలితాలు త్వరగా వచ్చాయి. 2022 నవంబరులో, స్కైరూట్ యొక్క ఉపఆర్బిటల్ విక్రమ్–ూ, ఇస్రో యొక్క సౌకర్యాల నుండి రాకెట్‌ను ప్రయోగించిన తొలి భారతీయ ప్రైవేట్ కంపెనీగా నిలిచింది. టీ హబ్ లో జరిగిన ఒక వేడుకలో, కేటీఆర్ దీనిని భారతదేశం యొక్క అంతరిక్ష సాంకేతిక పరిశ్రమకు 'నిజంగా చరిత్రాత్మక క్షణం' అని పేర్కొన్నాడు. 'ఇది హైదరాబాద్ నుండి మరింత మంచిగా జరగలేదు' అని చెప్పాడు మరియు రాష్ట్రంలో దేశంలోని తొలి సమగ్ర రాకెట్ డిజైన్, తయారీ మరియు పరీక్షా సౌకర్యం కోసం ప్రోత్సహించాడు. 'వారు తమ రాకెట్లను ఇతర ప్రాంతాలకు పంపకూడదు' అని ఆయన అన్నారు. 2025 నవంబరులో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హైదరాబాద్‌లోని స్కైరూట్ యొక్క ఇన్ఫినిటీ క్యాంపస్‌లో ఫ్లైట్–రెడీ విక్రమ్–1ను ఆవిష్కరించారు. 2026 మే నాటికి, ఈ కంపెనీ భారతదేశంలోనే తొలి స్పేస్ టెక్ యూనికార్న్‌గా మారింది. రెండు నెలల తర్వాత, ఇది ఉపగ్రహాలను ఆకాశంలోకి పంపించింది. విక్రమ్–1, సుమారు 20 మీటర్ల ఎత్తు, 350 కిలోల బరువున్న చిన్న ఉపగ్రహాలను తక్కువ భూమి కక్ష్యలోకి తీసుకెళ్లగలదు – ఇది హైదరాబాద్‌ను ప్రపంచ చిన్న ఉపగ్రహాల మ్యాప్‌లో బలంగా నిలబెట్టింది మరియు నగరానికి కొత్త రకం ప్రొపల్షన్, ఉపగ్రహ మరియు ఎయిరోస్పేస్–మటీరియల్స్ స్టార్టప్‌లను ఆకర్షించింది. భారతదేశానికి, ఇది ప్రైవేట్ స్పేస్‌ఫ్లైట్‌లో ఒక దూకుడు. తెలంగాణకు, ఇది చివరకు ప్రారంభానికి క్లియర్ అయిన దృష్టి.

## ఆగస్టు 30లోగా అన్ని గురుకుల విద్యాసంస్థల తనిఖీలు పూర్తి చేయాలి

**ప్రతి ఆర్సీవో వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, కళల్లోనూ ప్రతిభను పెంపొందించాలి**

**సంక్షేమ గురుకుల విద్యాసంస్థల రీజినల్ కోఆర్డినేటింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నందిశా నిర్దేశం**

**హైదరాబాద్ :** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (ఓఏఖుఃఅచిఖీఇమా) పరిధిలోని అన్ని గురుకుల విద్యాసంస్థలను ఈ ఏడాది ఆగస్టు 30లోగా పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం . బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. గురుకుల విద్యాసంస్థల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేలా అధికారులు పనిచేయాలని,ప్రతి రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ (ఖీఅూ) వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను సందర్శించాలని ఆదేశించారుర. ఆర్సీవోలు కేవలం పర్యవేక్షణకే పరిమితం కాకుండా ప్రధాన కార్యాలయం, జిల్లా యంత్రాంగం, విద్యాసంస్థల మధ్య సమన్వయం కల్పించే సంధాన కర్తలుగా వ్యవహరించాలని సూచించడం జరిగింది. సొంత భవనాలు లేని గురుకుల విద్యాసంస్థలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇందుకోసం సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమావేశమై అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఏ నియోజకవర్గానికి అనుమతి పొందిన విద్యాసంస్థ అదే నియోజకవర్గ పరిధిలో భవనాలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించి. అద్దె భవనాలకు చెల్లించే మొత్తంలో ఆరు శాతం నిధులను భవనాల మరమ్మతులకు తప్పనిసరిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యాసంస్థలో రెయిన్వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను సమర్థవంతంగా అమలు చేసి భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది . తల్లిదండ్రుల నుంచి వచ్చే ఫిర్యాదులు, సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడు ప్రధాన కార్యాలయానికి తెలియజేసి వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని. విద్యార్థులకు పాఠ్యాంశాల్లోనే కాకుండా క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసం వంటి రంగాల్లోనూ ప్రోత్సాహం అందించి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించి,ప్రతిభ గల విద్యార్థుల వివరాలు తెలియజేస్తే వారికి ప్రభుత్వం తరపున మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిసారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా సైకాలజిస్ట్ లతో అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించి,విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని . ఈ విద్యా సంవత్సరంలో ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరగకుండా వంటశాలలు, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల కనీసం 15 గురుకుల విద్యాసంస్థలను తాను, కమిషనర్, కార్యదర్శి అకస్మిక తనిఖీలు చేస్తామని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని హెచ్చరించడం జరిగింది .మూసీ గురుకుల విద్యాసంస్థకు సొంత భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని వెల్లడించడం జరిగింది . విద్యార్థులతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యతను కూడా వారికి అప్పగించాలని సూచించారు.

## నైరుతి రిటర్న్స్...

**హైదరాబాద్ :** ఎల్‌నీనో ప్రభావంతో కొన్ని వారాలుగా అడపాదడపా వర్షాలు తప్పా.. వరణుడి కరుణ లేదు. ఉక్కపోతతో కూడిన వాతావరణం.. రైతులలో పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో వాతావరణ శాఖ వర్షాలపై కీలక అప్డేట్ ఇచ్చింది. దేశంలో పలుచోట్ల నైరుతి రుతుపవనాలు యాక్టివ్ అయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది.. రాబోయే రోజుల్లో భారతదేశ నైరుతి రుతుపవనాలు తిరిగి బలం పుంజుకునేందుకు అవకాశం ఉండటంతో.. రాబోయే రోజుల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ.. అంచనా వేసింది. ప్రస్తుతం.. విస్తారంగా వర్షాలు కురవడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని.. ఆదివారం నుంచి వర్షపాతం క్రమంగా పెరిగి, వచ్చే వారం దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డి) పేర్కొంది. విడతల వారీగా కురిసే వర్షాలు నేలలో తేమను మెరుగుపరచి, పంట పెరుగుదలకు తోడ్పడి, మైదాన ప్రాంతాలంతటా నిరంతరంగా ఉన్న వేడి నుండి ఉపశమనం కలిగిస్తాయని అంచనా వేసింది.జూలై నెలలో చాలా వరకు రుతుపవనాలు బలహీనపడటానికి బంగాళాఖాతంలో బలమైన వాతావరణ వ్యవస్థలు లేకపోవడమే కారణమని చెప్పవచ్చు. తక్కువ అల్పపీడన వ్యవస్థలు ఏర్పడటంతో, తేమ రవాణా బలహీనపడి, మధ్య ? ద్వీపకల్ప భారతదేశం అంతటా సుదీర్ఘ పొడి వాతావరణం నెలకొంది. అనేక నగరాల్లో తేమ అధికంగా ఉన్నప్పటికీ, మేఘాలు ఏర్పడటం పరిమితంగా ఉండటంతో, చెప్పుకోదగ్గ వర్షపాతం లేక ప్రజలు అసౌకర్యమైన వేడిని తట్టుకోవలసి వచ్చింది. ఈ కాలంలో, వర్షపాతం ప్రధానంగా హిమాలయ ప్రాంతంలోని కొన్ని భాగాలకే పరిమితమైంది. అయితే పెద్ద వ్యవసాయ ప్రాంతాలలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందుబాటులో ఉన్న వర్షపాత సమాచారం ప్రకారం, ఈ నెలలో ఇప్పటివరకు భారతదేశంలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందువల్ల, కాలానుగుణ లోటును పూడ్చడానికి రాబోయే వర్షపాత కాలం అత్యంత కీలకం.ఆదివారం నుంచి పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తృతంగా కురిసి, వారం పొడవునా మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.. ఈశాన్య భారతదేశంలోని రాష్ట్రాలలో మొదట వర్షపాతం పెరిగే అవకాశం ఉంది.. ఆ తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ–ఎన్‌సిఆర్‌లలో వర్షపాతం పెరుగుతుంది. ఈ వాతావరణ వ్యవస్థ భూభాగంలోకి ప్రవేశిస్తున్నందున, మధ్య, వాయువ్య భారతదేశంలోని పలు ప్రాంతాలలో కూడా మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# మౌన రాజకీయాలు చేస్తున్న మల్లారెడ్డి

తెలంగాణ రాజకీయాల్లో సీనియర్ నేత, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని లక్ష్యంగా చేసుకుని సొంత పార్టీ సోషల్ మీడియా విభాగాలు ఒక్కసారిగా దాడికి దిగడం ఇప్పుడు రాష్ట్ర పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రజాకవి అందెశ్రీకి సంబంధించిన ఒక అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మల్లారెడ్డి ఒకే వేదికను పంచుకున్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వేదికపై నుంచే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో రాజకీయ విమర్శలు గుప్పించారు. అయితే, రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నప్పుడు పక్కనే ఉన్న మల్లారెడ్డి వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని, కనీసం నిరసన కూడా తెలపకుండా మౌనంగా ఉండిపోయారనేది గులాబీ శ్రేణుల ప్రధాన ఆగ్రహం.వాస్తవానికి, గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాల్లో మల్లారెడ్డి పెద్దగా చురుగ్గా వ్యవహరించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన పార్టీ కార్యక్రమాలకు కాస్త దూరంగానే ఉంటున్నారు. వర్తమాన రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా భారీ విద్యాసంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు ఉన్న నాయకులు ఎదుర్కొనే రాజకీయ ఒత్తిళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ రకమైన సమీకరణాలు, వ్యూహాలతో మల్లారెడ్డిని పార్టీలోకి చేర్చుకున్నారో.. ఇప్పుడు కేంద్ర, రాష్ట్రాల్లోని అధికార పార్టీలు కూడా అదే తరహా ఒత్తిళ్లకు లేదా ఆకర్షణ మంత్రాలకు పాల్పడుతున్నాయనేది బహిరంగ రహస్యం.ఇలాంటి కత్తిమీద సాము లాంటి పరిస్థితుల్లో, ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, సొంత పార్టీ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా సైలెంట్‌గా ఉండటమే ఒక రకంగా గొప్ప విషయం. ఈ సున్నితమైన తరుణంలో మల్లారెడ్డి లాంటి సీనియర్ నేతను గుర్తించకుండా, ఆయనపై సోషల్ మీడియా ద్వారా దాడి చేయించడం వల్ల బీఆర్ఎస్‌కు ఎలాంటి రాజకీయ ప్రయోజనమూ ఉండదు. మల్లారెడ్డి కేవలం ఒక సాధారణ ఎమ్మెల్యే మాత్రమే కాదు; మేడ్చల్ నియోజకవర్గంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని, బలమైన అనుచరగణాన్ని సంపాదించుకున్న ఒక స్టేచర్ ఉన్న లీడర్. ఆయన వ్యాపారాలు, విద్యాసంస్థల రక్షణ కోసం అధికార పక్షంతో సఖ్యతగా ఉండటం రాజకీయంగా సహజం. అంతమాత్రానికే ఆయనను బలిపశువును చేస్తూ ట్రోలింగ్ చేయడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. రేపటి రోజున రాజకీయ సమీకరణాలు మారి, కాంగ్రెస్ లేదా బీజేపీ కంటే బీఆర్ఎస్ పార్టీయే తమ భవిష్యత్తుకు బెటర్ అని మల్లారెడ్డి భావిస్తే.. ఆయన పార్టీ మారాలనే ఆలోచనను పక్కన పెట్టి మళ్లీ గులాబీ గూటిలోనే కొనసాగే అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఇప్పుడే ఆయనను టార్గెట్ చేసి దూరం చేసుకుంటే, ఆయన అధికార పార్టీ వైపు అడుగులు వేయడానికి బీఆర్ఎస్సే స్వయంగా దారి చూపించినట్లవుతుంది. కాబట్టి, ఆవేశంతో కాకుండా ఆలోచనతో, మల్లారెడ్డి లాంటి సీనియర్ల విషయంలో వ్యూహాత్మక మౌనాన్ని ప్రదర్శించడమే బీఆర్ఎస్ లీడర్‌షిప్‌కు మేలు చేకూరుస్తుందని అనుకోవచ్చు.



## యూనిఫాం 50 శాతంపై సౌత్ స్టేట్స్ హ్యాపీ

**హైదరాబాద్ :** దేశంలో నియోజకవర్గాల పునర్విభజ అంశం సరికొత్త మలుపు తిరిగింది. జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్ల విభజన జరిగితే ఉత్తరాది రాష్ట్రాల సీట్లు విపరీతంగా పెరిగి, జనాభా నియంత్రణను పక్కాగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పార్లమెంట్‌లో దారుణంగా పడిపోతుందనే భయాలు ఇన్నాళ్లూ ఉండేవి. అయితే, కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిన యూనిఫాం 50 శాతం సీట్ల పెంపు ఫార్ములా ఈ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. ఏ రాష్ట్రానికీ ఉన్న సీట్లు తగ్గకుండా, ఉన్న స్థానాలను యాభై శాతం పెంచే ఈ మధ్యేమార్గ ఫార్ములాకు దక్షిణాదిలోని ప్రధాన ప్రాంతీయ పార్టీలు లోపాయకారీగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో బలమైన చర్చ నడుస్తోంది.నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పై కేంద్రం ప్రతిపాదించినట్లుగా ప్రచారం జరుగుతున్న "యూనిఫాం 50 శాతం సీట్ల పెంపు ఫార్ములా" పట్ల దక్షిణాది పార్టీలు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

**దక్షిణాది పార్టీల వైఖరి సానుకూలత:**

జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పడిపోతుందనే భయాలు ఉండేవి. అయితే, ఏ రాష్ట్రానికీ ఉన్న సీట్లు తగ్గకుండా, ఉన్న స్థానాలను 50% పెంచే ఈ మధ్యేమార్గ ఫార్ములాకు దక్షిణాది ప్రాంతీయ పార్టీలు లోపాయకారీగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

డీఎంకే (తమిళనాడు): జనాభా ప్రాతిపదికన వెళ్తే తీవ్రంగా నష్టపోయే తమిళనాడు, ఈ ఫార్ములా వల్ల తమ సొంత రాష్ట్రంలో పొలిటికల్ స్పేస్ పెరగడమే కాకుండా పార్లమెంట్‌లో గొంతుక మరింత బలపడుతుందని భావిస్తోంది. ప్రాంతీయ ప్రయోజనాల దృష్ట్యా దీనిని తిరస్కరించాల్సిన అవసరం లేదని స్టాలిన్ ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.

బీఆర్ఎస్ (తెలంగాణ): పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి నిష్పత్తి దారుణంగా పడిపోనంత కాలం, ఈ 50% పెంపుదల మోడల్ వల్ల తమకు వచ్చే నష్టమేమీ లేదని భావిస్తూ సానుకూల ధోరణిలోనే ఉంది.

**తమిళనాడు, తెలుగు రాష్ట్రాల సీట్ల సమీకరణాలు**

ఈ ఫార్ములా ప్రకారం మూడు రాష్ట్రాలలో సీట్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది. దీనివల్ల ఎక్కువ మంది అభ్యర్థులకు అవకాశం లభించడంతో పాటు రాజకీయ పునరేకీకరణకు క్షేత్రస్థాయిలో మార్గం సుగమం అవుతుంది.రాష్ట్రాల వారీగా మారబోయే సీట్ల అంచనాలు:రాష్ట్రంప్రస్తుత లోక్‌సభ సీట్లు50% ఫార్ములా ప్రకారం పెరిగే సీట్లు (అంచనా)

| | | |
|---|---|---|
| తమిళనాడు | 39 | 59 |
| ఆంధ్రప్రదేశ్ | 25 | 37 - 38 |
| తెలంగాణ | 17 | 25 - 26 |

రాష్ట్రాలకు వచ్చే అదనపు సీట్లను, కేంద్ర నిధుల వాటాలను కోల్పోకూడదనే ఆర్థిక కోణంతో పాటు, ప్రాంతీయ అస్తిత్వం దెబ్బతినకుండా పార్లమెంట్‌లో బలం పెరుగుతుండటంతో డీఎంకే, బీఆర్ఎస్, టీడీపీ, వైఎస్సార్‌సీపీ సహా దాదాపు అన్ని పార్టీలు ఈ కొత్త పొలిటికల్ రియాలిటీని స్వీకరించే దిశగానే అడుగులు వేస్తున్నాయి.

## గ్యాప్ కంటిన్యూస్..

**మెదక్ :** బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు వర్సెస్ కేటీఆర్ పంచాయితీ నడుస్తుంది అన్న గుసగుసలు, లీకులు కొత్తేమీ కాకపోయినా, తాజాగా రంగనాయక్ సాగర్ వద్ద జరిగిన హరీష్ రావు పాదయాత్ర మరోసారి ఆ ఆరోపణలకు బలం చేకూర్చినట్లైంది.కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని ఎత్తిపోసి ప్రాజెక్టులు నింపాలని, కరువులో రైతన్నలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్నపూర్ణ సాగర్ నుండి రంగనాయక సాగర్ వరకు మాజీ మంత్రి హరీష్ రావు పాదయాత్ర చేశారు. హరీష్ రావు పాదయాత్రకు ఏర్పాట్లు కూడా భారీగానే జరిగాయి. భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలతో హరీష్ పాదయాత్ర సాగింది. అయితే, వాటిలో ఎక్కడా కేటీఆర్ ఫోటో లేదు. భారీ సైజులో హరీష్ రావు, చిన్నగా కేసీఆర్ ఫోటోతో మాత్రమే కనపడ్డాయి. దీంతో ఎంత సిద్ధిపేట కేంద్రంగా పాదయాత్ర చేసినా? పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ ఫోటో వేయటం కనీసం ప్రోటోకాల్. బాధ్యత. కానీ, కేటీఆర్ ఫోటోను ఎందుకు పక్కనపెట్టినట్లు? కావాలనే ఇలా చేశారన్న అభిప్రాయం వినపడుతోంది.నిజానికి తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్రంలో పాదయాత్ర చేస్తాను అని ఇప్పటికే కేటీఆర్ ప్రకటించారు. జిమ్ లో జాయిన్ అయ్యి, రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు సన్నద్ధం కూడా అవుతున్నారు. ఆ మధ్య సంగారెడ్డి జిల్లా రైతాంగానికి అండగా ఉండేందుకు, సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టు కోసం పాదయాత్ర చేస్తానని హరీష్ రావు ప్రకటించారు. ఇప్పుడు సిద్ధిపేట జిల్లాలో ప్రాజెక్టుల వద్ద పాదయాత్ర చేస్తున్నారు. పైగా పార్టీ జెండాల్లో ఎక్కడా కేటీఆర్ ఫోటో లేకుండా.పార్టీలో వెనకబడకుండా ఉండేందుకే హరీష్ వర్గం ఈ పాదయాత్రలను టేకప్ చేసిందని? కావాలనే కేటీఆర్ ఫోటోను పక్కనపెట్టిందని? కృష్ణార్జునులు అని ఎంత చెప్పినా, ఆధిపత్య పోరు ఎంతలా ఉందో ఇప్పుడు కనపడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో కవిత కూడా పార్టీలో కొట్లాటలు, ఆధిపత్యపోరు గురించి చెప్పిన మాటలను కూడా ప్రస్తావిస్తున్నారు.

## ఫలించిన 22 ఏళ్ల పోరాటం




**మెదక్ :** ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసిత రైతుల 22 ఏళ్ల పోరాటం ఫలించింది. కందు కూరు మండలం లేమూరు లోని సర్వే నంబర్ 102లో అభివృద్ధి చేసిన ప్లాట్లను కేటాయించేం దుకు రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులు అంగీక రించారు. ఆరుగురు సీఎంలకు విన్నవించి, ఇటీవల మూడు నెలల పాటు దీక్షలు చేసిన రైతుల సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మార్గం సుగమమైంది. ఈ మేరకు 23 మంది సీలింగ్ పట్టాదారులకు 325 చ.గజాలు, కాస్తులో ఉన్న 148 మందికి 200 చ.గజాల చొప్పున ప్లాట్లు దక్కనున్నాయి. అయితే 38ఈ పట్టాదారుల సమస్య పరిష్కారం కావాల్సి ఉంది.ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసితుల సుదీర్ఘ పోరాటం ఎట్టకేలకు 22 సంవత్సరాల తర్వాత ఫలించింది. నిర్వాసిత రైతులకు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం లేమూరులో ప్లాట్లు కేటాయించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలోని తుక్కుగూడ డివిజన్ పరిధిలోని రావిర్యాల, జెన్నాయిగూడ గ్రామాల్లో మొత్తం 730.17 ఎకరాల భూమిని 2003-04లో అప్పటి ప్రభుత్వం ఏపీఐఐసీ కోసం సేకరించింది. ఇందులో కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాన్ని మినహాయించి.. మిగిలిన 679.13 ఎకరాలకు పరిహారంగా జెన్నాయిగూడ వద్ద 35 ఎకరాలను అభివృద్ధి చేసి ప్లాట్ల రూపంలో కేటాయిస్తామని అప్పట్లో ప్రతిపాదించారు. అయితే.. ఆ సమయంలో కేటాయించిన ప్యాకేజీకి 38ఈ పట్టా రైతులు అంగీకరించకపోవడంతో కేటాయింపు ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వాలు మారడంతో బాధితులకు న్యాయం జరగలేదు.ఈ సమస్య పరిష్కారం కోసం భూనిర్వాసిత రైతులు గత 22 ఏళ్లుగా విరామం లేకుండా పోరాటం చేస్తూనే ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు దాదాపు ఆరుగురు ముఖ్యమంత్రుల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. 2003లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర సీఎం చంద్రబాబును, 2006లో వైఎస్ రాజశేఖరరెడ్డిని కలిశారు. ఆ తర్వాత కొణిజేటి రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలకు వినతిపత్రాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ విషయాన్ని కేసీఆర్, కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టే సమయంలో మళ్లీ ప్రభుత్వం మారింది. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు గత మూడు నెలలుగా రిలే నిరాహారదీక్షలు చేపట్టడం గమనార్హంఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేఎల్ఆర్.. బాధితుల సమస్యను ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని టీజీఐఐసీ ఎండీని ఆదేశించింది. దీంతో స్పందించిన అధికారులు కందుకూరు మండలం లేమూరులోని సర్వే నంబరు 102లో ఉన్న 130 ఎకరాల అసైన్డ్ భూమిని అభివృద్ధి చేసి రైతులకు ప్లాట్లు ఇవ్వడానికి అంగీకరించారు.

# హైదరాబాద్‌లో కొత్తగా మరో 15 రిటైల్ మాల్స్..

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో రిటైల్ రంగానికి లభిస్తున్న ఆదరణతో మరో 15 కొత్త మాల్స్ ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం 30కి పైగా మాల్స్ ఉండగా.. కొత్తగా 6 గ్రేడ్-1, పలు గ్రేడ్-2 మాల్స్ జతకానున్నాయి. సంధ్య లులూ, ఫోరం మాల్, వంశీరామ్, బ్రూక్‌ఫీల్డ్ వంటి దిగ్గజ మాల్స్ రాబోతున్నాయి. కాగా, నిర్వహణ భారం, ఆధునిక పోటీ తట్టుకోలేక పాత మాల్స్ క్రమంగా ఆస్పత్రులు, కామర్షియల్ టవర్లుగా మారుతున్నాయి. మరోవైపు నగరంలోని అన్ని దిక్కులా మాల్స్ కల్చర్ విస్తరిస్తున్నట్లు అనరాక్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.హైదరాబాద్ మహానగరంలో రిటైల్ రంగం శరవేగంగా విస్తరిస్తోంది. మాల్స్ సంస్కృతి నగరంలో కొత్త శిఖరాలకు చేరుకుంటోంది. తాజాగా అందిన వివరాల ప్రకారం.. ఈ సంవత్సరాంతానికి లేదా వచ్చే ఏడాది నాటికి గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా కొత్తగా మరో 15 మాల్స్ ప్రారంభం కానున్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే నగరంలో చిన్నవి, పెద్దవి కలిపి 30కి పైగా మాల్స్ అందుబాటులో ఉన్నాయి. దేశంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి అని అనరాక్ వంటి ప్రముఖ రియల్ ఎస్టేట్ పరిశోధనా సంస్థలు వెల్లడిస్తున్నాయి.ఒకప్పుడు కేవలం సెంట్రల్ హైదరాబాద్ ప్రాంతానికే పరిమితమైన మాల్స్, ఇప్పుడు నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్ అంటూ నగర నలుమూలలకూ విస్తరించాయి. కొత్తగా రాబోతున్న వాటిలో ఆరు మాల్స్ గ్రేడ్-1 కేటగిరీకి చెందినవిగా ఉండనున్నాయి. దీంతో నగరంలో గ్రేడ్-1 మాల్స్ సంఖ్య 9 నుంచి 15కి చేరనుంది. మరోవైపు.. కొత్తగా అత్యాధునిక మాల్స్ రూపుదిద్దుకుంటుండటంతో పాత మాల్స్ నిర్వహణ తీవ్ర భారంగా మారి తెరమరుగయ్యే పరిస్థితి నెలకొంది. కొన్ని పాత మాల్స్ ఇప్పటికే ఆస్పత్రులుగా, వాణిజ్య సముదాయాలుగా రూపాంతరం చెందుతుండగా.. మరికొన్ని మాల్స్ నిర్మాణ దశలోనే ఇతర వాణిజ్య సంస్థలుగా మారిపోతున్నాయి.నగరంలో రాబోతున్న ప్రధాన గ్రేడ్-1



మాల్స్ చూసినట్లయితే.. నార్సింగి వద్ద దేశంలోనే అతిపెద్ద మాల్స్‌లో ఒకటిగా సంధ్య లులూ మాల్ రానుంది. రాజేంద్రనగర్‌లోని ప్రెస్టీజ్ సిటీలో దాదాపు 12 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫోరం మాల్ నిర్మితమవుతోంది. గచ్చిబౌలి పరిసరాల్లో యూనిటీ మాల్, నార్సింగి వద్ద లగ్జరీ మాల్‌గా వంశీరామ్ మాల్, కోకాపేట వద్ద ఏరియా బై ఫెయిర్‌మౌంట్, కర్మాన్‌ఘాట్ వద్ద కొలీసియం మాల్ రూపుదిద్దుకుంటున్నాయి. వీటితో పాటు నానక్‌రామ్‌గూడ వద్ద ఎస్ఏఎస్ ఐ-టవర్స్ రిటైల్, రాయదుర్గంలో బ్రూక్‌ఫీల్డ్ కే రహేజా కార్ప్ మాల్, డౌన్ టౌన్ మాల్స్ అందుబాటులోకి రానున్నాయి.వీటితో పాటు మీడియం అండ్ కమ్యూనిటీ కేటగిరీ కింద రాబోతున్న గ్రేడ్-2 మాల్స్ నగరంలో రీజినల్ రిటైల్ అవసరాలను తీర్చనున్నాయి. హస్తినాపురంలో హెచ్ఎస్ఆర్ ఆర్క్ మాల్, మణికొండలో రామిరెడ్డి మాల్, బాలానగర్‌లో స్టార్ లైట్ మాల్, బండ్లగూడ పరిసరాల్లో టామ్రా మాల్ నిర్మాణంలో ఉన్నాయి. ఆధునిక సౌకర్యాలు, విశాలమైన పార్కింగ్, అంతర్జాతీయ బ్రాండ్లతో వస్తున్న ఈ కొత్త మాల్స్ రాకతో హైదరాబాద్ రిటైల్ మార్కెట్ స్వరూపమే మారిపోనుంది.

# 78 మండలాల్లో కరువు జాడలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు లేక రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. తెలంగాణలోనూ వానలు కురియడం లేదు. అనేక మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. తాగు, సాగు నీటికి కూడా ఇబ్బందికరంగా మారింది. వానలు లేకపోవడంతో ప్రాజెక్టుల్లో నీరు లేదు. తెలంగాణ ఎక్కువగా భూగర్భ జలాల పై ఆధారపడి సేద్యం సాగుతుంది. కానీ విపరీతమైన ఎండల కారణంగా చాలా బోర్లు ఎండిపోయాయి. అనేక మండాలలను కరువు పరిస్థితులు ప్రకటించడానికి ప్రభుత్వం సిద్ధమయింది. ఎల్ నినో ప్రభావం తెలంగాణలో స్పష్టంగా కనిపిస్తుంది.మరొకవైపు జులై నెలలో చల్లదనాన్ని నిండుకుని ఉండే తెలంగాణ నేటికీ వేసవి కాలాన్ని తలపిస్తుంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా మేరకు ఈరోజు వానలు అక్కడకక్కడ పడతాయని, తేలికపాటి వానలు మాత్రమే పడతాయని చెప్పింది. ఈ కరువు నుంచి బయటపడాలంటే కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిందే.ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి రెండు నెలలు గడుస్తున్నా, రాష్ట్రంలోని 78 మండలాల్లో చుక్క వర్షం కూడా పడలేదు. చెరువులు పూర్తిగా ఎండిపోయి, పంట పొలాలు కష్టాల్లో ఉన్నాయి. వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం, రాష్ట్రంలో సగటున 24 రోజులే వర్షాలు కురిసినట్లు తెలుస్తోంది. పలు జిల్లాల్లో పది రోజులు కూడా వర్షం కురవలేదని అధికారులు పేర్కొన్నారు. నేలలో తేమ ఆరిపోయి, నాటిన విత్తనాలు మాడిపోతున్నాయి. కొన్ని మొలకెత్తినప్పటికీ, అవి వాడిపోయి నేలవాలుతున్నాయి. ఈ పరిస్థితి రైతుల ఆశలను మరింతగా దెబ్బతీస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 462 మండలాల్లో లోటు వర్షపాతం నమోదవుతోంది. ములుగు జిల్లాలో మాత్రమే వర్షపాతం సాధారణ స్థాయిని మించి ఉంది. ములుగు జిల్లాలో 343.2 మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉండగా, 350 మిల్లీ మీటర్ల వర్షం పడింది. కానీ, మిగతా జిల్లాల్లో 33 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్ 1 నుండి జులై 19 వరకు



సాధారణంగా 254.3 మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉంది, కానీ కేవలం 170.7 మిల్లీ మీటర్లు మాత్రమే కురిసాయి. గత సంవత్సరం ఇదే కాలంలో 204.3 మిల్లీ మీటర్లు వర్షం కురిసింది, అయితే ఈసారి పరిస్థితి మరింత కష్టంగా ఉంది.సాధారణంగా జులైలో నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల ఎక్కువ వర్షాలు కురుస్తుంటాయి. కానీ ఈసారి 53 శాతం లోటు వర్షపాతం నమోదవుతోంది. జూన్ నుండి సెప్టెంబర్ వరకు సాధారణంగా 740.6 మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉంది, కానీ ఇప్పటి వరకు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. జూన్‌లో 130.3 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 115.3 మిల్లీ మాత్రమే కురిసింది. జులైలో 227.4 మిల్లీ వర్షం పడాల్సి ఉంది, కానీ 61.5 మిల్లీ మాత్రమే కురిసింది. ఈ పరిస్థితి రైతుల సాగుకు తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలంలో గోదావరి నది కూడా వెలవెలబోతుంది. ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడుతున్న కరవు పరిస్థితుల వల్ల దాదాపు 2 వేల ఎకరాల సాగు ప్రశ్నార్థకంగా మారింది. వాజేడు, ఏటూరునాగారం, మంగంపేట, వెంకటాపురం మండలాల్లో రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు

# ముందుకు సాగని ఎస్ఐఆర్

**హైదరాబాద్ :** హైదరాబాద్ సాఎఖీ ప్రక్రియ సజావుగా నడవటం లేదు. బీఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫారంలను పంపిణీ చేసి తిరిగి ఇవ్వాలని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. హైదరాబాద్ లో మాత్రం బీఎల్ఓలు సాఎఖీ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనడం లేదు. హైదరాబాద్ నగరం పరిధి ఎక్కువ కావడం, అపార్ట్ మెంట్లు ఎక్కువగా ఉండటంతో వాచ్ మెన్ కు ఎన్యుమరేషన్ ఫారాలు ఇచ్చి వెళ్లిపోయే వారి సంఖ్య ఎక్కువగా కనపడుతుంది. ఎన్యుమరేషన్ ఫారాలు నింపడానికి అవసరమైన సలహాలు, సూచనలు కూడా చేయకపోవడంతో బీఎల్ఓలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి వరకూ ఇరవై శాతం మాత్రమే ఎన్యుమరేషన్ జరిగిందని చెబుతున్నారు. బీఎల్ఓలు పెద్దగా పట్టించుకోకపోవడంతోనే సాఎఖీ ప్రక్రియ సజావుగా నడవడం లేదు. పైగా బీఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫారం పూర్తి చేయడంలో సహకరించాల్సింది పోయి అసలు పట్టీపట్టన్నట్లు వ్యవహరించడంతోనే ఈ ప్రక్రియ సజావుగా జరగడం లేదు. అనేక మంది తమకు ఓట్లు ఉన్నా లేకపోయినా పరవాలేదు అనుకునే దశకు చేరుకున్నారు. బీఎల్ఓలు నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని అంటున్నారు. .. దీనికి బీఎల్ఓలను ప్రశ్నిస్తే తాము వచ్చి ఫారాలు నింపేందుకు సహకరించ లేమని, తమకు మంచినీళ్లు కూడా ఇవ్వడం లేదని ఎదురుదాడికి దిగుతున్నారు. అనేక ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. హైదరాబాద్ లో అపార్ట్ మెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటన్నింటికీ ఎక్కి దిగాలంటే కష్టమే. కానీ తమకు మంచి నీళ్లు ఇవ్వలేదని, టీ అడగలేదంటూ కుంటిసాకులు చెబుతూ సాఎఖీ ప్రక్రియ ను నీరుగార్చడమేంటన్న ప్రశ్న తలెత్తుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర



ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోకపోతే ఆగస్టు 3వ తేదీ వరకూ పెంచినా ఈ సాఎఖీ ప్రక్రియ సజావుగా పూర్తి కాదన్న వాస్తవం గ్రహించాలి.

## బిజినెస్

### గ్రాన్యూల్స్ లాభం 180 కోట్లు




**హైదరాబాద్ :** ప్రముఖ ఫార్మా సంస్థ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.180 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన లాభంతో పోలిస్తే 60 శాతం వృద్ధి నమోదైంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం 22 శాతం ఎగబాకి రూ.1,476.8 కోట్లకు చేరుకున్నది. ఈ సందర్భంగా కంపెనీ సీఎండీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఆశాజనక పనితీరును కనబరిచినట్టు, యూరప్, ఇతర దేశాల్లో కంపెనీ విక్రయాలు అంచనాలకుమించి నమోదు కావడం కలిసొచ్చిందన్నారు.

### హాట్‌కేక్‌లా డాటా సెంటర్లు



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా డాటా సెంటర్లు హాట్‌కేక్‌ల్లా ఎగరేసుకొని పోతున్నాయి కార్పొరేట్ టెక్నాలజీ దిగ్గజ సంస్థలు. ప్రస్తుత సంవత్సరం తొలి ఆరు నెలల్లో డాటా సెంటర్లు నిర్వహిస్తున్న సంస్థలు అదనంగా తమ సామర్థ్యాన్ని 59 శాతం పెంచుకున్నాయని సర్వే వెల్లడించింది. జనవరి నుంచి జూన్ మధ్యకాలంలో డాటా సెంటర్ల డిమాండ్ 258 మెగావాట్లకు చేరుకున్నట్టు రియల్ ఎస్టేట్ ఎన్సల్టెన్సీ సావిల్లిస్ ఇండియా తెలిపింది. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో డాటా సెంటర్ల సామర్థ్యం 162 మెగావాట్లు ఐటీగా ఉన్నది. దీంతో దేశవ్యాప్తంగా డాటా సెంటర్ల సామర్థ్యం 1.8 గిగావాట్లకు చేరుకున్నది. వీటిలో హైపర్‌స్కేలర్లు 36 శాతం వాటాను కలిగివుండగా, ఎంటర్‌ప్రైజెస్‌లు 8 శాతం, ఎడ్జ్ డాటా సెంటర్‌లు ఒక్క శాతం వాటాను కలిగివున్నాయని సావిల్స్ తెలిపింది. మిగిలిన 55 శాతంలో హైపర్‌స్కేలర్లు, ఎంటర్‌ప్రైజెస్‌లు రెండింటికి సేవలు అందించే సంస్థలు ఉన్నాయి. దేశీయ డాటాసెంటర్ల రంగం గణనీయమైన విస్తరణకు సిద్ధంగా ఉన్నాయి..2030 నాటికి మొత్తం సామర్థ్యం దాదాపు నాలుగు రెట్లు పెరిగి 7 గిగావాట్లకు చేరుకుంటుందని సావిల్స్ ఇండియా డైరెక్టర్ శ్రీహరి శ్రీనివాసన్ తెలిపారు. దేశీయ డాటా మార్కెట్ నిరంతర వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని, ఈ రంగంలోకి భారీగా పెట్టుబడులు పెడుతుండటం, డెవలపర్లు వస్తుండటం ఇందుకు కారణమన్నారు తక్కువ ఖర్చు, ప్రదేశంతో సంబంధం లేని స్వభావం, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి కారణాలతో భారత్‌ను ఒక వ్యూహాత్మక గమ్యస్థానంగా మారుతున్నదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు.

# రూ.1.42 లక్షల కోట్ల మోసాలు

## గత ఐదేండ్లలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ప్రకటించాయన్న కేంద్రం

**న్యూఢిల్లీ :** గడిచిన ఐదు ఆర్థిక సంవత్సరాల్లో (2021-22 నుంచి 2025-26 వరకు) రూ.1,42,112 కోట్లు మోసపోయామని దేశంలోని వాణిజ్య బ్యాంకులు (ప్రభుత్వ, ప్రైవేట్, విదేశీ, స్మాల్ ఫైనాన్స్, పేమెంట్స్, స్థానిక బ్యాంకులు కలిపి), అఖిల భారత ఆర్థిక సంస్థలు ప్రకటించాయి. ఇదే సమయంలో రూ.6,389 కోట్లు రికవరీ అయినట్టు తెలిపాయి. ఈ మేరకు మంగళవారం పార్లమెంట్‌కు కేంద్రం వెల్లడించింది. అయితే కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభకు సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో.. ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులపై తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన సమాచారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వారానే తమకు వచ్చిందని, ఆ వివరాలేవీ ఆర్థిక మంత్రిత్వ శాఖ వద్ద లేవని చెప్పడం గమనార్హం.

**ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో..**

ఈ ఏడాది మార్చి 31దాకా 15,577 ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులపై బకాయిల వసూలు కోసం దావాలు వేసినట్టు ప్రభుత్వ రంగ బ్యాంకులు తెలియజేశాయి. అలాగే 10,894 కేసుల్లో సర్ఫేసి చట్టం కింద చర్యలకు దిగామని బ్యాంకర్లు పేర్కొన్నారు. ఇక మరో 7,173 కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదైంది. కాగా, ఈ ఏడాది మార్చి ఆఖరునాటికి సర్కారీ బ్యాంకులు.. ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారుల నుంచి రూ.52,360 కోట్ల బకాయిలను వసూలు చేశాయి. అలాగే మోసంగా వర్గీకరించిన ఖాతాల నుంచి రికవరీ ప్రక్రియ కొనసాగుతున్నదని, ఆర్బీఐ లెక్కల ప్రకారం సదరు ఖాతాల నుంచి గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో రూ.6,389 కోట్ల రికవరీ జరిగిందని చౌదరి ఈ సందర్భంగా పార్లమెంట్‌కు తెలియజేశారు.




**రికవరీ ఏజెన్సీలపై..**

2025-26లో రికవరీ ఏజెన్సీలకు సంబంధించి బ్యాంకులపై 18,021 ఫిర్యాదులను అందుకున్నామని సహాయ మంత్రి మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రెట్టింపునకుపైగా పెరిగాయని చెప్పారు. నాడు 8,623 ఫిర్యాదులు వచ్చినట్టు పేర్కొన్నారు. వేధింపులతో కూడిన రుణాల వసూళ్ల ప్రక్రియల నుంచి రుణగ్రహీతలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామననారు.

## చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..
## ఆగిపోయిన ఇమేజ్ జనరేషన్ ఫీచర్.. ఓపెన్ ఏఐ విచారణ

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది వినియోగిస్తున్న ఏఐలలో చాట్‌జీపీటీ ఒకటి. ఓపెన్‌ఏఐ సంస్థ దీన్ని నిర్వహిస్తోంది. తాజాగా చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఇమేజ్ జనరేషన్ ఫీచర్ ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆగిపోయినట్లు తెలుస్తోంది. దీంతో వినియోగదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అయితే, ఇది తాత్కాలికంగానే ఆగిపోయింది. చాట్‌జీపీటీలో మిగతా ఫీచర్స్ బాగానే పని చేస్తున్నాయి. చాట్‌జీపీటీ డ్యాష్‌బోర్డ్‌లోని ఇమేజ్ జనరేషన్ ఫీచర్ కొంతసేపటి క్రితం నిలిచిపోయింది. దీనిపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు రావడంతో చాట్‌జీపీటీ యాజమాన్య సంస్థ ఓపెన్‌ఏఐ దీనిపై విచారణ జరుపుతోంది. త్వరలోనే సేవల్ని పునరుద్ధరిస్తామని, ఫీచర్ అందుబాటులోకి తెస్తామని పేర్కొంది. యూజర్లు ఏఐ ఇమేజ్ క్రియేట్ చేస్తుంటే పని చేయడం లేదు. ఇదే సమయంలో టెక్స్ట్ బేస్డ్ కన్వర్జేషన్స్, ఇతర సర్వీసులు బాగానే అందుతున్నాయి. ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీలో ఎక్కువ మంది వాడే ఫీచర్లలో ఇమేజ్ జనరేషన్ ఒకటి. దీని ద్వారా పలువురు ఏఐ ఇమేజ్‌లతోపాటు ఇల్లస్ట్రేషన్స్, ఆర్ట్ వర్క్, గ్రాఫిక్స్, ఎడిటెడ్ ఇమేజెస్ వంటివి క్రియేట్ చేసుకుంటారు. ప్రతివారం ఈ ప్లాట్‌ఫామ్‌పై బిలియన్ల కొద్దీ ఇమేజ్‌లు క్రియేట్ అవుతున్నాయి. చాట్‌జీపీటీలో ఈ ఫీచర్ ప్రారంభమైన తొలి వారంలోనే 130 మిలియన్ల యూజర్లు 700 మిలియన్ల ఇమేజ్‌లు క్రియేట్ చేశారు. ప్రస్తుతం ఒక వారానికి 1.5 బిలియన్ల ఇమేజ్‌లు క్రియేట్ అవుతున్నాయి. ఇమేజ్ ఎడిటింగ్‌ను కూడా చాట్‌జీపీటీ సులభతరం చేసింది. దీనిలో ఇమేజ్‌లు ఎడిట్ చేయడం కూడా చాలా తేలిక.




# గ్లాస్గో పిలుస్తోంది!

## రేపటి నుంచి కామన్వెల్త్ గేమ్స్

**గ్లాస్గో (స్కాట్లాండ్):** ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీకి తెరపడి మూడు రోజులు గడిచాయో లేదో క్రీడాభిమానులను అలరించేందుకు మరో మెగా క్రీడా ఈవెంట్ సిద్ధమైంది. బ్రిటిష్ పాలిత దేశాల మధ్య నాలుగేళ్లకోసారి జరిగే కామన్వెల్త్ గేమ్స్ బుధవారం ప్రారంభమవుతాయి. స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరం వేదికగా ఆగస్టు 2వ తేదీ వరకు కామన్వెల్త్ గేమ్స్ జరుగుతాయి. ఈ క్రీడలకు మస్కట్‌గా యునికార్న్ (ఒంటికొమ్ము గుర్రం)ను ఎంపిక చేశారు. దీనికి 'ఫినీ' అని పేరు పెట్టారు. 74 దేశాల నుంచి 3000 మందికిపైగా క్రీడాకారులు పాల్గొంటారు. భారత్, ఆస్ట్రేలియా, కెనడా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా తదితర దేశాల నుంచి ఒలింపిక్, ప్రపంచ చాంపియన్‌షిప్ పతక విజేతలు ఈ క్రీడల్లో బరిలోకి దిగనున్నారు. వాస్తవానికి 2026 కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్యహక్కులు ఆస్ట్రేలియాలోని విక్టోరియా నగరానికి కేటాయించారు. అయితే 2023లో ఈ క్రీడలు నిర్వహించలేమంటూ ఆస్ట్రేలియా ప్రకటించింది. దాంతో ఈ క్రీడల నిర్వహణకు మరోసారి గ్లాస్గో ముందుకొచ్చింది. 2014 కామన్వెల్త్ గేమ్స్ కూడా గ్లాస్గోలోనే జరిగాయి. ఓవరాల్‌గా స్కాట్లాండ్‌లో కామన్వెల్త్ క్రీడలు స్కాట్లాండ్‌లో జరగనుండటం ఇది నాలుగోసారి. అంతకుముందు 1970, 1986లో స్కాట్లాండ్ రాజధాని ఎడిన్‌బర్గ్ కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చింది. 2022 బర్మింగ్‌హామ్‌లో 20 క్రీడాంశాల్లో పోటీలు జరిగాయి. ఈసారి 10 క్రీడాంశాల్లోనే (3ఇ3 బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, జూడో, నెట్‌బాల్, స్విమ్మింగ్, ట్రాక్ సైక్లింగ్, లాన్ బౌల్స్) నిర్వహించనున్నారు. భారత్ నుంచి 125 మంది క్రీడాకారులు 10 క్రీడాంశాల్లో పోటీపడనున్నారు. 2030 కామన్వెల్త్ గేమ్స్ భారత్‌లోని అహ్మదాబాద్ నగరంలో జరగనున్నాయి.



## తొలి రౌండ్‌లోనే ప్రణయ్, దేవిక నిష్క్రమణ

**చాంగ్జౌ:** చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్--1000 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు తొలి రోజు నిరాశ ఎదురైంది. పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్... మహిళల సింగిల్స్‌లో దేవిక సిహాగ్ తొలి రౌండ్‌లోనే ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించారు. థాయ్‌లాండ్ ఓపెన్ చాంపియన్ దేవిక 19--21, 21--19, 13--21తో ప్రపంచ 20వ ర్యాంకర్ బుసానన్ (థాయ్‌లాండ్) చేతిలో పోరాడి ఓడిపోయింది. 2023 ప్రపంచ చాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత ప్రణయ్ 10--21, 14--21తో లియోంగ్ జున్ హావో (మలేసియా) చేతిలో పరాజయం చవిచూశాడు. నేడు మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో భారత స్టార్ పీవీ సింధు భారత్‌కే చెందిన ఉన్నతి హుడాతో ఆడుతుంది. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో యుషి తనాకా (జపాన్)తో లక్ష్య సేన్; అల్వీ ఫర్హాన్ (ఇండోనేసియా)తో ఆయుశ్ తలపడతారు. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో టాప్ సీడ్ ఫెంగ్ యాన్ జె--హువాంగ్ డాంగ్ పింగ్ (చైనా)లతో గద్దె రుత్విక శివాని--రోహన్ ... గువో జిన్ వా--చెన్ ఫాంగ్ హుయ్ (చైనా)లతో తనీషా క్రాస్టో--ధ్రువ్ కపిల పోటీపడతారు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో లియాంగ్ వె కెంగ్--వాంగ్ చాంగ్ (చైనా)లతో హరిహరన్--అర్జున్ ఆడతారు.



## స్పోర్ట్స్

### పటిష్ట స్థితిలో యువ భారత్





**కొలంబో:** శ్రీలంక పర్యటనలో ఉన్న భారత అండర్-19 జట్టు.. ఆతిథ్య దేశంతో ఆడుతున్న సెకండ్ టెస్ట్‌లో రెండు రోజుల ఆట ముగిసే సమయానికి మ్యాచ్‌ను శాసించే స్థితిలో నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు మనాల్ చౌహాన్ (150), కుశాగ్ర ఓజా (111) శతకాలకు తోడు కెప్టెన్ యశ్వర్ధన్ (78) రాణించడంతో పర్యాటక జట్టు 411 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన శ్రీలంక అండర్-19 టీమ్.. భారత బౌలర్లు కట్టడిచేయడంతో రెండో రోజు ఆట చివరికి 40 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 122 రన్స్ చేసి కష్టాల్లో పడింది.

### నేను బాధ్యతాయుతంగా ఆడాలి: తిలక్ వర్మ

**హరారే:** తన బ్యాటింగ్ తీరుపై వస్తున్న విమర్శలపై భారత టీ20 వైస్ కెప్టెన్ తిలక్ వర్మ స్పందించాడు. 'ఈ ఆటలో మీరు పరిస్థితులకు తగ్గట్టు బ్యాటింగ్ చేయాల్సి ఉంటుంది. ఏ స్థానంలో బ్యాటింగ్‌కు పంపినా బాదుడే అంటే కుదరదు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో పవర్‌ప్లేలోనే ఐదు వికెట్లు కోల్పోవడంతో బ్యాటింగ్‌కు వెళ్లా. అప్పుడు హిట్టింగ్ చేస్తాననడం సరికాదు. ఫస్ట్ బాల్ నుంచే వేగంగా ఆడటం నాకూ తెలుసు. కానీ నేను నా దేశానికి ఆడుతున్నప్పుడు, వైస్‌కెప్టెన్‌గా మరింత బాధ్యతతో ఆడాల్సి ఉంటుంది' అని తిలక్ తెలిపాడు.





# వరుణ్ తేజ్‌తో మారుతి నెక్స్ట్ ప్రాజెక్ట్

ప్రభాస్ ది రాజాసాబ్ తర్వాత దర్శకుడు మారుతి ఇప్పటి వరకు తన ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో కాస్తా గ్యాప్ ఇచ్చారు. గతేడాది డిసెంబర్‌లో వచ్చిన ది రాజాసాబ్ రెబల్ స్టార్ అభిమానులను నిరాశపర్చిన సంగతి తెలిసిందే. దీంతో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటనేది టాలీవుడ్‌లో చర్చ మొదలైంది. ప్రస్తుతం మారుతి తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టినట్లు టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం నడుస్తోంది. తన తర్వాత మూవీ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌తో ప్లాన్ చేస్తున్నారని లేటేస్ట్ టాక్. వరుణ్ హీరోగా ఓ కొత్త కథను తెరకెక్కించే ఆలోచనలో ఉన్నట్లు సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ విషయంపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. ది రాజాసాబ్ తర్వాత మారుతి తెరకెక్కిస్తోన్న మూవీ కావడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కాగా.. వరుణ్ తేజ్ ప్రస్తుతం కొరియన్ కనకరాజుతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ మూవీ విడుదలకు సిద్ధమైంది. ఆ తర్వాత నిహారిక నిర్మిస్తున్న బరి అనే చిత్రంలో నటించనున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల అనంతరం మారుతి-వరుణ్ తేజ్ కాంబోలో మూవీ పట్టాలెక్కే ఛాన్స్ ఉందని టాలీవుడ్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందేమో వేచి చూడాల్సిందే.

# చరణ్ కోసం సెంటిమెంట్ బ్రేక్ చేయనున్న సుకుమార్..

**హీరోయిన్‌గా ఆమె పేరు జోరుగా వినిపిస్తోందిగా..!**

క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైనట్లు తెలుస్తుండగా, ఇప్పుడు హీరోయిన్ ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సుకుమార్ కెరీర్‌ను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలో కొత్త హీరోయిన్‌కే అవకాశం ఇచ్చారు. ఒకసారి నటించిన కథానాయికను వెంటనే మరో సినిమాలో రిపీట్ చేయలేదు. ఇదే ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ సినిమా కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు పరిశీలించినప్పటికీ, రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుకుమార్‌తో 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో రష్మిక సక్సెస్‌ఫుల్‌గా పనిచేయడంతో, మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే అభిప్రాయం టీమ్‌లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఈ ఫ్రెష్ పెయిర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం భావిస్తోందట. అంతేకాకుండా ప్రస్తుతం రష్మిక పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలతో దూసుకుపోతుండటం కూడా నిర్మాతలకు అదనపు బలంగా మారింది. ఆమె క్రేజ్ సినిమాకు అన్ని భాషల్లో మంచి బిజినెస్‌కు దోహదపడుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రష్మికనే హీరోయిన్‌గా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒకే హీరోయిన్‌ను వరుసగా రెండు చిత్రాల్లో తీసుకున్న దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే హీరోయిన్ ఎంపికపై పూర్తి స్పష్టత రానుంది.ఇక రష్మిక కెరీర్ విషయానికి వస్తే ఈ అమ్మడు నేషనల్ క్రష్‌గా దూసుకుపోతూ అన్ని భాషలలో వరుస సినిమాలు చేస్తూ కెరీర్‌లో బిజీగా ఉంది.





# షూటింగ్ లొకేషన్‌లో కాలు జారి కిందపడ్డ బాలయ్య..

## వెంటనే ఆసుపత్రికి తరలించిన చిత్ర యూనిట్

నందమూరి బాలకృష్ణ ఈ వయస్సులోను కుర్ర హీరోలతో పోటీ పడి సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో సినిమా చేస్తుండగా, ఈ చిత్ర షూటింగ్ తాజాగా కాకినాడ పోర్ట్ ప్రాంగణంలో జరుగుతుంది. అయితే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం కాకినాడ పోర్ట్ పరిసరాలలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా, ఆయన అనుకోకుండా కాలు జారి కిందపడిపోయారు.దాంతో ఆయన మోకాలిక స్వల్ప గాయం అయింది. వెంటనే చిత్ర బృందం షూటింగ్ ఆపేసి బాలయ్యని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన వైద్య బృందం ఇతర పరీక్షలు కూడా నిర్వహించారు. స్వల్ప గాయమే అయిందని, కంగారు పడాల్సిన పనిలేదని వైద్యులు స్పష్టం చేశారు. అయితే కొన్ని రోజుల పాటు బాలయ్య విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్టు సమాచారం. ఇక సినిమాల విషయానికి వస్తే.. గోపిచంద్ మలినేనితో పాటు కొరటాల దర్శకత్వంలోను బాలయ్య ఓ చిత్రం చేస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యువసుధ ఆర్ట్స్, ఎస్ఎల్‌వీ సినిమాస్ సంస్థలు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలకృష్ణ ఈ సినిమాలో గత చిత్రాలకు భిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని, మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో కూడిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కుతుందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్‌లో సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బాలకృష్ణ-కొరటాల శివ కాంబినేషన్‌పై అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంది. గతంలో బాలయ్య కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'సింహా' చిత్రానికి కొరటాల శివ రచనా సహకారం అందించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా డైలాగ్‌లు, మాస్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు దర్శకుడిగా కొరటాల, బాలయ్యతో సినిమా చేస్తుండటంతో అదే స్థాయి మాస్ ట్రీట్ మరోసారి దక్కుతుందనే అంచనాలు అభిమానుల్లో ఉన్నాయి.బాలకృష్ణ కెరీర్‌లో 'సమరసింహా రెడ్డి', 'నరసింహ నాయుడు', 'సింహా', 'వీరసింహారెడ్డి' వంటి ఫ్యాక్షన్ నేపథ్యంలో వచ్చిన చిత్రాలు ఘన విజయాలు సాధించాయి. అందుకే చీదీఖ112 కూడా అదే తరహా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 'గాడ్ ఆఫ్ వార్'లో కియారా అద్వానీ?

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు హీరోయిన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ చిత్రం పురాణ గాథల స్ఫూర్తితో రూపొందనున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా అని వార్తలు వస్తుండగా.. ఎన్టీఆర్ ఇందులో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథలో కీలకమైన మహిళా పాత్రకు కియారా సరిపోతారని మేకర్స్ భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్టీఆర్, కియారా అద్వానీ ఇప్పటికే 'వార్ 2' చిత్రంలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమాలో వారి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. దీంతో 'గాడ్ ఆఫ్ వార్'లో నిజంగానే కియారా హీరోయిన్‌గా ఎంపికైతే.. తొలిసారి ఎన్టీఆర్ సరసన పూర్తి స్థాయి కథానాయికగా కనిపించే అవకాశం ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. కియారా నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీంతో కొందరు అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నారు. అయితే ఇవి కేవలం అభిమానుల అభిప్రాయాలే తప్ప, సినిమా ఫలితాలతో నేరుగా సంబంధం ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967